క్లుప్తంగా

పశు వైద్యశిబిరం



కురవి : మండలంలోని సూదనపల్లిలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ బి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణం పొందేందుకు పశువులు, జీవాలు కలిగిన రైతులు దరఖాస్తులను స్థానిక పశువైద్య అధికారికి ఇవ్వాలని తెలిపారు. ఈశిబిరంలో 156 పశువులకు వైద్యం చేశారు. 68 దూడలకు నట్టల మందు అందించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

తొర్రూరు : డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, సీఐ రవీందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగవాణి, సీఐ రవీందర్‌లు మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో వైద్యులు రంజిత్‌కుమార్, అధ్యాపకులు నారాయణ, లక్ష్మి, రమేశ్ నాయక్, వీరన్న పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

చిన్నగూడూరు : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉగ్గంపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలకు వంద మీటర్ల దూరం వరకు పొగాకు ఉత్పత్తులను నిషేధించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వలియుద్దీన్, పీహెచ్‌సీ సిబ్బంది రాధాకుమారి, సుమలత, హెచ్ఎం రెహమాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గూడూరు : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఎస్సై బి.గిరిధర్‌రెడ్డి, పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. 30 ద్విచక్ర వాహనాలు, పత్తి బస్తాలతో వెళ్తున్న వాహనాలు, ఆటోలను తనిఖీ చేశారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన



గార్ల : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్సై ఎస్.జీనత్ కుమార్ సూచించారు. బుధవారం గార్లలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సైబర్ క్రైమ్‌ను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు, మహిళలపై యువకులు దుశ్చర్యలకు పాల్పడితే వెంటనే డయల్-100 లేదా 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సదస్సులో హెచ్ఎం జోగయ్య, వార్డెన్ రాధిక, ఉపాధ్యాయులు గంగావత్ శ్రీనివాస్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆడపిల్లల లోటు సమాజానికి చేటు

మహబూబాబాద్ అర్బన్ : సమాజంలో స్త్రీ, పురుషులు సమానమే అని ఆడపిల్లల లోటు సమాజానికి చేటు అని జిల్లా వైద్యశాఖ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పారా మెడికల్ ఒకేషనల్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పండ్ల విక్రయదారుల ఆందోళన

తొర్రూరు : ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ ఎదుట పండ్లు విక్రయిస్తున్న తమను ఖాళీ చేయించే ప్రయత్నాలు మానుకోవాలని విక్రయదారులు పేర్కొన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట పండ్లు విక్రయిస్తున్న వారిని ఖాళీ చేయాలని మున్సిపల్, ఆర్టీసీ అధికారులు ఆదేశించారు. దీంతో ఆందోళన చెందిన విక్రయదారులు నిరసన తెలిపారు. గత 20 ఏళ్లుగా బస్టాండ్‌ను నమ్ముకుని పండ్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు తమను ఖాళీ చేయిస్తే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయం చూపుతామని అధికారులు తెలిపినప్పటికీ విక్రయదారులు ససేమిరా అన్నారు. బస్టాండ్ ఎదుటనే పండ్ల విక్రయాలు మంచిగా జరుగుతాయని, ప్రత్యామ్నాయ స్థలాల్లో గిరాకీ ఉండదని తేల్చిచెప్పారు. విక్రయదారులతో ఆర్టీసీ డీఎం పద్మావతి, ఎస్టీఐ రజితారెడ్డి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రమేశ్ చర్చలు జరిపారు.

చదువుతోనే సముచిత గౌరవం

పెద్దవంగర : చదువుతోనే సమాజంలో సముచిత గౌరవం లభిస్తుందని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం, ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు.

ప్రయాణం..నరకప్రాయం

- కంకరకే పరిమితమైన రహదారులు
- ఫారెస్ట్ అనుమతులు లేక కొన్ని.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మరికొన్ని
- ఇబ్బందులు పడుతున్న ఏజెన్సీ ప్రజలు



కంకరపోసి వదిలేసిన ప్రధాన రహదారి

కొత్తగూడ : మారుమూల ఏజెన్సీ పల్లెలకు మెరుగైన రవాణ వ్యవస్థ కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరడం లేదు. ఆయా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఏజెన్సీ ప్రజలకు శాపంలా మారుతోంది. ఏజెన్సీలోని ఏ గ్రామానికి వెళ్లాలన్నా గుంతలు, కంకర, మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల్లోని ఏజెన్సీ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.

ఫారెస్ట్ అనుమతులు రాక..

మండలంలోని చెరువుముందు తండా నుంచి దొరవారి వేంపల్లి, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కుందెనపల్లి, పొగుళ్లపల్లి నుంచి గోవిందాపూర్, బోరింగ్‌తండా నుంచి నీలంపల్లి, కిష్టాపూర్ క్రాస్ రోడ్డు నుంచి బక్కచింతలపల్లి, ఓటాయి నుంచి అంకన్నగూడెం, కార్లాయి నుంచి గూడూరు మండలం ఊట్ల వరకు, గంగారం మండలంలోని తిరుమలగండి నుంచి పుట్టలభూపతి అక్కడి నుంచి గుట్టమీది తండా, గూడూరు మండలంలోని కొంగరగిద్ద, ఎర్రకుంట తండా, సురేష్‌నగర్ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమశాఖ నిధులు కేటాయించి టెండర్లు సైతం ఖరారు చేశారు. కానీ మొదటి దఫా అనుమతులతో కాంట్రాక్టర్లు కంకర పోసి, బీటీ వేసేందుకు అనుమతి లేదంటూ ఫారెస్ట్ అధికారులు పనులను మధ్యలోనే నిలిపి వేశారు. గత మూడేళ్లుగా ఆయా గ్రామాల ప్రజలు కంకర రోడ్లపై ప్రయాణం చేస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆపద సమయంలో ఏజెన్సీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో..

కొత్తగూడ నుంచి గుంజేడు జాతర వరకు (జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారి) రెన్యూవల్ బీటీ, బూర్కపల్లి వాగు నుంచి కొత్తపల్లి వాగు వరకు బ్రిడ్జి నిర్మాణంతో పాటు బీటీ నిర్మాణం (మండలంలోని సగం గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి) కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లలో ఒకరు కంకర పోసి వదిలేస్తే మరొకరు మొరం పోసి వదిలేశాడు. దీంతో దుమ్ముధూళి లేస్తూ, కంకర రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఏజెన్సీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొత్తపల్లి నుంచి ఓటాయి క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు ఇంకా ప్రారంభించక పోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



బస్సు వెళ్తుంటే దుమ్ములేస్తున్న కొత్తపల్లి రోడ్డు

విరాళాల నిధులపై విచారణ



విచారణ చేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ సునీత

గార్ల : మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో విరాళాల నిధులు దుర్వినియోగం అయ్యాయని కొందరు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ వరంగల్ అసిస్టెంట్ కమీషనర్ సునీత విచారణ చేపట్టారు. నాటి ఆలయ కమిటీ చైర్మన్, ఆలయం ఈఓ కలిసి భక్తులు ఇచ్చిన విరాళాలను, దేవాలయం అభివృద్ధికి చేసిన ఖర్చుల లెక్కలు చెప్పాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈమేరకు అసిస్టెంట్ కమిషనర్ సునీత దేవాలయం ప్రాంగణంలో ఫిర్యాదుదారుల సమక్షంలో బహిరంగ విచారణ చేపట్టారు. 2022 మార్చి నుంచి ఇప్పటి వరకు భక్తులు అందజేసిన విరాళాల వివరాలు రెండు రోజుల్లో లిఖిత పూర్వకంగా తనకు అందజేయాలని ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌ను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సమత, మాజీ ఈఓ నందనం కవిత, ఫిర్యాదుదారులు, భక్తులు పాల్గొన్నారు.

గుంజేడు ముసలమ్మ ఆలయ ఈఓపై..

కొత్తగూడ : ఇటీవల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గుంజేడు ముసలమ్మ ఆలయ ఈఓ భిక్షమాచారిపై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత బుధవారం విచారణ చేపట్టారు. ఏసీబీ అధికారులను ఆశ్రయించిన సాంబయ్యను పిలిపించి ఈఓకు ఎందుకు డబ్బులిచ్చావని ప్రశ్నించారు. సీజ్ చేసిన షాపును తెరిపించుకోవడానికి డీడీ తీసేందుకు ఇచ్చానని, ఈఓ తనకు సహకరించక పోవడంతోనే ఏసీబీ అధికారులను ఆశ్రయించానని సాంబయ్య చెప్పాడు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సదానంద్‌గౌడ్

తొర్రూరు : ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్ తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సదానంద్‌గౌడ్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు గుంటుక యాకయ్య, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, నాయకులు చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, హరికృష్ణాచారి, ప్రభాకర్‌రావుపాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



వంటగదిని పరిశీలిస్తున్న డీఎల్పీఓ, ఎంపీడీఓ

చిన్నగూడూరు : స్థానిక కేజీబీవీని మండల ప్రత్యేక అధికారి భీమ్లా నాయక్ (ఆర్‌అండ్‌బీ ఈఈ) బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్ రూం, తరగతి గదులతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు వసతి కల్పించాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీఓ రామారావు ఉన్నారు.

జాగ్రత్తగా తయారు చేయాలి: డీఎల్పీఓ

దంతాలపల్లి : వసతి గృహంలో విద్యార్థులకు అందజేసే వంటలను జాగ్రత్తగా తయారు చేయాలని తొర్రూరు డీఎల్పీఓ పుల్లారావు అన్నారు. మండలంలోని పెద్దముప్పారం ఎస్సీ బాలుర వసతిగృహాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్‌పాష పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

నర్సింహులపేట : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను బుధవారం మండల ప్రత్యేకాధికారి ప్రేమ్‌కుమార్ తనిఖీ చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు ముస్లిం దంపతుల భిక్ష



పడిని తీసుకెళ్తున్న షేక్ అజ్జు పాషా దంపతులు

నెల్లికుదురు : మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారణ స్వాములకు బుధవారం నెల్లికుదురు కాంగ్రెస్ మైనార్టీ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ అజ్జు పాషా దంపతులు స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో భిక్ష ఏర్పాటు చేసి వారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభించాలి

గూడూరు : మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాల భవన పనులను వెంటనే ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని బుధవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ డిమాండ్ చేశారు.

మండల కమిటీ ఎన్నిక



గూడూరు : ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్ అధ్యక్షతన బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దారం నరేష్, ప్రధాన కార్యదర్శి సోలం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా వాసం భద్రయ్య, ధనసరి సారయ్య, తుర్స సుధాకర్, బంగారి సుదర్శన్, వట్టం నవీన్, జాయింట్ సెక్రటరీగా ఈసం యాకయ్య, కమిటీ సభ్యులుగా ఈసం సుధాకర్, వీరన్న, కొట్టెం రాజేష్‌లను ఎన్నుకున్నారు.

రోగులకు పరీక్షలు నిర్వహించాలి

దంతాలపల్లి/నెల్లికుదురు : ప్రజావైద్యశాలకు వచ్చే రోగులకు అన్ని రకాల పరీక్షలు ఆస్పత్రిలోనే నిర్వహించాలని ప్రగతి శీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నెల్లికుదురు, దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రజావైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సమస్యలను రోగులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

డోర్నకల్ : నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ డోర్నకల్‌లో మెరుగైన విద్యావసతులు లేక ఉన్నత చదువుల కోసం దూరప్రాంతాలకు వెళ్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఆకేరు, పాలేరు వాగులను కాపాడాలి

మరిపెడ రూరల్ : ఆకేరు, పాలేరు వాగులను కబ్జాల నుంచి కాపాడాలని లంబాడీల ఐక్య వేదిక (లైవ్) రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త గుగులోత్ రమేశ్ నాయక్ అన్నారు. బుధవారం ఆకేరు, పాలేరు వాగులను వారు సందర్శించారు.

సంక్షిప్త సమాచారం

వెండి మకరతోరణం బహూకరణ

కురవి : మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజీ) శివారు బంగారుగూడెం జీపీ పరిధిలోని చౌళ్ల తండాలో గల శ్రీచక్రాదారేశ్వర స్వామివారికి దాతలు అభిషేక్‌రెడ్డి-రాజశ్రీ(యూఎస్ఏ), గార్లపాటి సింగారెడ్డి-సుమాంజలి బుధవారం వెండి మకరతోరణాన్ని ఆలయ పూజారికి బహూకరించారు. వెండి మకరతోరణాన్ని శివలింగానికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

కూలీలకు జీవనభృతి అందించాలి

నెల్లికుదురు : వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి నెలకు రూ.12 వేలు జీవనభృతి అందించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నెల్లికుదురు : మండలంలోని మునిగలవీడు జెడ్పీఎస్ఎస్ విద్యార్థులు ఆనంద్, ధనుష్ రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం స్వప్న బుధవారం తెలిపారు. అలాగే మండలంలోని జెడ్పీఎస్ఎస్‌కు చెందిన విద్యార్థి భూక్య జగన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మిట్టకోలు రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు చెడుపల్లి ఐలయ్య తెలిపారు.

నేడు విస్తృతస్థాయి సమావేశం

నెల్లికుదురు : మండల కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద నేడు (గురువారం) నిర్వహించే బీసీ రాజ్యాధికార సమితి విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల ఇన్‌చార్జి వరిపల్లి ఉప్పలయ్య కోరారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిటీల నిర్మాణం, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లపైన చర్చ జరుగుందన్నారు.

రేపు గణిత శాస్త్ర టాలెంట్ టెస్టు

దంతాలపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈ నెల 29న గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ బేతు రవి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..జెడ్పీ హైస్కూళ్లకు ఒక గ్రూపు, ఇతర పాఠశాలలు ఒక గ్రూపుగా నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

దంతాలపల్లి : టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య కోరారు. మండలకేంద్రంలోని ఓ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డిసెంబర్ 1 న కురవి మండలకేంద్రంలో నిర్వహించబోయే జిల్లా మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

పెద్దవంగర : కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్‌గౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీకేఎస్ సమావేశాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 29న సీరోలు మండలంలోని చింతలపల్లిలో నిర్వహించనున్న జిల్లా సదస్సు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు అయోధ్య, మల్లయ్య, అంజయ్య, సోమిని, రాజు, వెంకన్న, సారయ్య, లచ్చయ్య, యాకన్న, సంపత్‌లు పాల్గొన్నారు.

వేతనాల బిల్లులు చేయడంలో జాప్యం

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వేతనాల బిల్లులు చేయడంలో గిరిజన శాఖ కార్యాలయం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 108 మంది ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 8వ తేదీన జిల్లా గిరిజన శాఖ కార్యాలయానికి రాష్ట్ర గిరిజన కమిషనరేట్ నుంచి రూ.కోటి 26లక్షలు బడ్జెట్ కాపీ వచ్చింది. వేతనాలు బిల్లులు చేయకపోవడం వెనుక పలు అనుమానాలు వస్తున్నాయని, గిరిజన శాఖలో అధికారులకు డబ్బులు చెల్లిస్తేనే బడ్జెట్ బిల్లులు చేస్తారని సీఆర్టీలు వాపోతున్నారు. ఆరు నెలలుగా వేతనాలు రాక ఆర్థికంగా నష్టపోతు, అప్పులు చేసి బతుకుతున్నామని పలువురు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

- ఆర్డీఓ గణేశ్



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ గణేశ్

దంతాలపల్లి : ఎస్సారెస్పీ 9 ఆర్ఎల్ కాల్వ కింద భూములు కోల్పోతున్న రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తొర్రూరు ఆర్డీఓ గణేశ్ తెలిపారు. మండలంలోని రామవరం, తూర్పుతండాకు చెందిన 13మంది రైతుల సుమారు మూడెకరాల భూములను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2006లో రైతులకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం కాల్వ నిర్మాణానికి అడ్డుపడడం సరికాదన్నారు. ఎస్సారెస్పీ నీటితో భూగర్భజలాలు పెరిగి సాగు, తాగునీరుతో రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే ఉన్నతాధికారులకు తెలిపి వాటిని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కాటం చంద్రరాజేశ్వర్, డీఐఓఎస్ బుచ్చయ్య, ఎస్సారెస్పీ డీఈ రాజకుమార్, ఆర్ఐ నజీముద్దీన్, సర్వేయర్ నిత్యాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు



మాట్లాడుతున్న హెచ్ఎం నర్సింహారావు

డోర్నకల్ : స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటిబాట పట్టారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు, పరీక్షల్లో సాధిస్తున్న మార్కులు, హాజరు శాతం తదితర అంశాలను విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి, ఇంటి వద్ద పిల్లల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు ఉపాధ్యాయులు ప్రతిరోజూ సాయంత్రం విద్యార్థుల ఇళ్లకు వెళ్తున్నారు. బుధవారం బోరింగ్‌తండా, చాప్లాతండాతో పాటు గొల్లచర్ల శివారు తండాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లిన ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం బండి నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, శ్రీనివాస్, సాహెబ్‌అలీ, షేక్ అమీనాబీ, శ్యామలమాలతి, వంకరయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పట్టించుకోని డీడీ



నిరసన తెలుపుతున్న గిరిజన నాయకులు



కురవి: మాట్లాడుతున్న కిషన్‌నాయక్

- లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్

మహబూబాబాద్ అర్బన్ : గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సైదా నాయక్ గత నాలుగు నెలల నుంచి జిల్లా కార్యాలయానికి రాకుండా, గిరిజనుల సమస్యలను పట్టించుకోకుండా తప్పించుకు తిరుగుతున్నాడని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ నాయక్ అన్నారు. ఈ మేరకు జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయం ఎదుట లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలపై పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా వారి వద్ద నుంచి రూ. లక్షల నగదు తీసుకుని అవినీతి ఉద్యోగులకే వత్తాసు పలుకుతున్నాడన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సైదా నాయక్ పై సమగ్ర విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని, లేనిచో దశలవారీగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ధరావత్ హథీరాం నాయక్, గుగులోత్ రిషి నాయక్, లకావత్ సోమ్లా నాయక్, మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలపై పర్యవేక్షణ ఏదీ?

కురవి : రాష్ట్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలపై ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తోందని, పాఠశాలలపై పర్యవేక్షణ లేకుండా పోయిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం సమావేశం బానోత్ దేవానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఫుడ్‌పాయిజన్‌తో మృతి చెందడం బాధాకరమన్నారు. మృతికి కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్నినాయక్, వెంకన్న, రాజా, స్వామి, రమేష పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: గిరిపురంలో..



నర్సింహులపేటలో..



కనీస వేతనం అమలు చేయాలి



కేసముద్రం: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నెల్లికుదురు/ డోర్నకల్/ మరిపెడ రూరల్ / నర్సింహులపేట/ కేసముద్రం : కేజీబీవీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగానాయక్, ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా మండలాల కేజీబీవీలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వప్న, సుమలత, రంజిత్, కుమార్, జనార్దన్, నరేందర్, భాస్కర్, యుగేందర్,డోర్నకల్ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కోశాధికారి ఎం.మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె మున్నీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్: నిరసన తెలుపుతున్న కేజీబీవీ సిబ్బంది



నెల్లికుదురులో..


విద్యార్థులకు స్నాక్స్ అందజేత



స్నాక్స్ అందజేస్తున్న సంజీవరెడ్డి

కేసముద్రం : మండలంలోని కల్వల జెడ్పీహైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం స్నాక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో నరేందర్, అశోక్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాయకులు

బయ్యారం : అనారోగ్యంతో బాధపడుతున్న పేద మహిళ బట్టు రమ వైద్య ఖర్చులకు ఇల్లెందు మార్కెట్ కార్యదర్శి నరేష్ బుధవారం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది రంజిత్, మోహన్‌రావు, బయ్యారం మిత్రులు వ్యవస్థాపకులు రాజేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి..

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని గంధంపల్లి-కొత్తపేటకు చెందిన ఉపాధ్యాయుడు సంద్ర ఉపేందర్‌రావు కుటుంబానికి బుధవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి

తొర్రూరు రూరల్ : దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. మండలంలోని మడిపల్లిలో ఐకేపీ, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తిరుపతిరెడ్డి ప్రారంభించారు. నాయకులు నిరంజన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, సంతోష్, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.